విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆదివారం 26 జనవరి, 2025. 4 పేజీలు

అదానీ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : గ్రామీణ మహిళలు తమ నైపుణ్యం ద్వారా ఆర్థిక అభివృద్ధికి, అదానీ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటగిరి వారి ఆధ్వర్యంలో శని వారం పోర్ట్ ఆర్ అండ్ ఆర్ కాలనీ మధుర నగర్‌లో మేకింగ్ ట్రైనింగ్ పచ్చళ్ళు ఊరగా యలు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతతో పౌష్టికాహారాన్ని ఎలా తయారు చేయాలి విషయంపై. మేకింగ్ ట్రైనింగ్ ఊరగా యల తయారీ శిక్షణ 20 మంది మహిళలు శిక్షణ పొందారు. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆర్ సెల్వరాజ్ డాక్టర్ సిహెచ్ రమేష్ బాబుతో పాటు షేక్ షాహుల్ హమీద్ మరియు టి అరుణ్, కె రమేష్ బాబు,పి మురళి అదానీ ఫౌండేషన్ నుంచి శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు కేవీకే లోని హోం సైన్స్ సైంటిస్ట్ డాక్టర్ బి. విజయశ్రీ మాట్లాడుతూ గ్రామీణ మహిళల జీవనో పాధిని శిక్షణ ఎంత ఉపయోగ పడుతుందని తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సీఈవో జగదీష్ పటేల్ ఆధ్వర్యంలో అదానీ ఫౌండేషన్ కృషి జీవనోపాధి పెంపుదల శిక్షణను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదాని విద్యా మందిర్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు పెద్ద కాపు శివఈశ్వరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

సార్వత్రిక ఎన్నికల్లో

ఉత్తమ సేవలందించినందుకు అవార్డులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తమ సేవలందించినందుకు గానూ నెల్లూరు తెలుగు గంగ ప్రాజెక్టు స్పెషల్ కలెక్టర్ వి.కె.శీనానాయక్ అవార్డు అందుకున్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కావలి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన శీనానాయక్ ఓటింగ్ శాతం పెంచేందుకు విశేషంగా కృషి చేసినందుకు, సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించినందుకు గానూ రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. అలాగే రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ ఓఎస్డీగా పనిచేస్తున్న గోళ్ల వెంకటేశ్వర్లు 2024 సార్వత్రిక ఎన్నికల్లో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట రిటర్నింగ్ అధికారిగా ఉత్తమ సేవలందించినందుకు చీఫ్ సెక్రటరీ చేతులమీదుగా రూ.15వేలు నగదు బహుమతి, ప్రశంసాపత్రం,జ్ఞాపికను అందుకున్నారు. మనుబోలు తహశీల్దారుగా పనిచేస్తున్న సుబ్బయ్య బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన సమయంలో ఉత్తమ సేవలకు గానూ అవార్డు అందుకున్నారు. గతంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ గా పనిచేసిన పి దేవి కుమారి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఏఈ ఆర్వో గా ఉత్తమ సేవలు అందించినందుకు అవార్డు అందుకున్నారు.ఉదయగిరి బిఎల్ఓ వై. హజరత్ బి, కావలి బిఎల్ఓ కే నాగార్జున నెల్లూరు జిల్లా నుంచి అవార్డులు అందుకున్నారు. జిల్లాకు చెందిన అధికారులు రాష్ట్ర స్థాయిలో అవార్డు అందు కోవడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : పోలీస్ కవాతుని స్వయంగా పరిశీలించి పెరేడ్ బాగుంది. ఇదే స్ఫూర్తితో పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలి.జెండా వందనం నకు విచ్చేసే ముఖ్య అతిథి, అతిథులు గౌరవార్థం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.లిప్రతి ఒక్కరినీ డిఫ్ఎండీ ద్వారా తనిఖీ చేసి పంపాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశాలుఇచ్చారు.కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.జెండా వందనంనకు విచ్చేయు ప్రజాప్రతి నిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమర యోధులు, విద్యార్థులు ప్రజలకు సరియైన సదుపా యాలపై పలు సూచనలుచేశారు గణతంత్ర వేడు కల మొదలు కార్యక్రమం నుండి చివరి వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించిన ఎస్పీ వాహ నాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండా లని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తదుపరి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చానా ఎస్పీ. ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, అడిషనల్, ఎస్పీ(ఏ ఆర్) మునిరాజ, డిఎస్పీ (ఏ ఆర్) చంద్రమోహన్,ఎస్బి డిఎస్బి శ్రీనివాసరావు అడ్మిన్ హరిబాబు, ఆర్ఐ వెల్ఫేర్ రాజారావు, అంకమరావు, పౌల్ రాజు,ఎస్ బి-1 సీఐ వెంకటేశ్వరరావు ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తరాలు పంచం- వచ్చి తీసుకుపోండి

పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తీరుపై విమర్శలు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో ఈ మధ్య కాలంలో మంచి సేవలు అందించి ప్రజలకు దగ్గర అయిన ఉలవపాడు పోస్ట్ఆఫీస్ మళ్ళీ పాత పద్దతిలో ప్రజలు కు ఇబ్బంది కి గురిచేస్తు వార్తల లోకి ఎక్కింది.గతంలో పోస్ట్ పోస్ట్ మాన్ గా పనిచేసిన వ్యక్తి అందరికి అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ఉత్తరాలు బట్వాడా చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నాడు. అతనిని వేరే ప్రదేశానికి బదిలీ పై పంపించడం తో సదరు స్థానంలో సొంత నిర్ణయం పై వేరొకరిని నియమించారు.ఆ నియామకం నోటిఫికేషన్ ఆధారంగా జరిగిందా లేదా అనేది ఒక ప్రశ్న .సరే నియమించు కున్న వ్యక్తి విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా అంటే అది లేదు.ఒక ఫోన్ తీసుకొని ఉత్తరము వచ్చిన వాళ్లకి ఫోన్ చేసి పోస్ట్ ఆఫీస్ నుండి కాల్ చేస్తున్నాము.మీకు ఉత్తరం వచ్చింది త్వరగా పోస్ట్ ఆఫీస్ కి వచ్చి తీసుకుపోండి. లేట్ అయితే వెనుకకు పంపించి వేస్తాం అంటూ తెలుపుతున్నారు.ఎవరైనా గిరిజనులు మేము పనికి వచ్చాం అమ్మగారు..రేపు తీసుకుంటాం అంటే కుదరదు అంటూ వెనుకకు తిప్పి పంపించిన సందర్భాలు కూడా లేకపోలేదు.కొందరి దగ్గర అయితే ఉత్తరం తెచ్చి ఇవ్వాలి అంటే ఆయిల్ ఖర్చు నలబై రూపాయలు ఇవ్వాలంటూ వసూలు చేసిన ఘటనలు కూడా ఉన్నాయి.అది అలా ఉంటే ఉదయాన్నే బస్ కు విలువైన ఉత్తరాలు పార్సల్ లు వస్తే తీసుకొని వెళ్లి పోస్ట్ ఆఫీస్ కు అందించే వ్యక్తులు కూడా విలువైన ఉత్తరాలను ప్రైవేట్ వ్యక్తుల ద్వారా తెప్పించు కుంటున్నారు.ఇవి మచ్చుకు ఒకటి రెండు మాత్రమే ఇలా పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పని తీరు పై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఉత్తరాలు బట్వాడా చేయని సిబ్బంది పై వారి ఫోన్ సంభాషణ తో కూడిన ఆధారాల తో పై అధికారులకు ఫిర్యాదు చేసినట్టు సమాచారం. కావున సిబ్బంది తీరు ని గాడి లో పెట్టాలిసిన పోస్ట్ మాస్టర్ తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

లోపలి పేజీలలో....

యువత ఓటును నమోదు చేసుకోవాలి

....4లో

వార్డు సచివాలయ కార్యదర్శులు సమన్వయంతో విధులు నిర్వహించండి: కమిషనర్

.....3లో

ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ

.....4లో

సబ్ కలెక్టర్ చేతులమీదుగా

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కందుకూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించబడిన వ్యాస రచన క్విజ్, వక్తృత్వ పోటీలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనపరిచారు. బి.నిహారిక (ప్రథమ స్థానం), షేక్ నజ్లీన్(తృతీయ స్థానం), ఎం వి ఎల్ నిహారిక (తృతీయ స్థానం) లో నిలిచి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ చేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ఈ సందర్భంగా బి ఆర్ ఆక్స్ఫో లి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా మంచి అవగాహన ఉన్నప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యువిద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా కందుకూరు నియోజకవర్గస్థాయిలో నిర్వహించబడిన వ్యాస రచన క్విజ్, వక్తృత్వ పోటీలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనను కనపరిచారు. బి.నిహారిక (ప్రథమ స్థానం), షేక్ లోఎం వి ఎల్ నిహారిక (తృతీయ స్థానం) లో నిలిచి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ రిచేతుల మీదుగా శనివారం ప్రశంసా పత్రాలను అందుక న్నారు.ఈ సందర్భంగా బి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ ఉన్నం భాస్కర రావు మాట్లా డుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా మంచి అవగాహన ఉన్నప్పుడే వారు ఉత్తమ పౌరులుగా తయారవుతారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్ర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

పొదలకూరు నుండి తిరుమలకు కాలినడకన గోవింద స్వాములు

విశాలాంధ్ర-రాపూరు:పొదలకూరు నుండి గోవింద స్వాములు కాలి నడకన తిరుమలకు బయలు దేరిన గోవింద స్వాములు రాపూరు మీదు గా తిరుమలకు పోతు రాపూరు మి డియాతో గోవింద స్వామి వాసు మాట్లాడుతు గత 9 సంవత్సరాల నుండి గోవింద మాలదరించి కాలిన డకన బయలు దెరుతు స్వామిని మొదటి సంవత్సరం 7 మందితో పాదయాత్ర మొదలైందని 8 సంవ త్సరం 70 మందితో ,ఈ సంవత్స రం 9 వ సం 80 మందితో బయలు దెరుతున్నామని వాసు స్వామి తెలి యజేసారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి హుండీ లెక్కింపు

ఈ శనివారం ఆదాయం రూ7,67,112రూ



విశాలాంధ్ర- వలేటివారి పాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 7,67,112రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి. కె. వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ.5,450లు, కుంకుమార్చన ద్వారా రూ13,440లు, తలనీలాల ద్వారా రూ26,600 లు, వాహన పూజలద్వారా రూ. 2,380లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 1,78,200లు, స్థల పురాణం ద్వారా రూ. 640లు, రూము అద్దెలు ద్వారా రూ. 26,990లు, కవర్లు ద్వారా రూ. 4,800,లడ్డూ ప్రసాదం ద్వారా రూ1,63,420లు, అన్న ప్రసాదముద్వారా రూ. 3,40,076లు,ఇతర విరాళాలు, 5,116రూపాయలు మొత్తం 7,67,112 రూపా యలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణా ధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

బాల భవన్‌లో రిపబ్లిక్ డే పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా గ్రంధాలయం స్టోన్ హౌజ్ పేటలో రిపబ్లిక్ డే సందర్భంగా బాల భవన్ ఆధ్వర్యంలో శనివారం డ్రాయింగ్ వకృత్వ పోటీలు నిర్వహించారు . సాంకేతిక భారత్ గ్రీన్ ఇండియా అంశాలమీద 100 మంది ప్రైవేట్ ప్రభుత్వ పాటశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల భవన్ డైరెక్టర్ సుభద్రా దేవి మాట్లాడుతూ రిపబ్లిక్ డే ప్రాముఖ్యత గుర్చి పిల్లలకి తెలియచేయడానికి ఈ ఏడాది ప్రభుత్వం దేనిమీద దృష్టి పెట్టారో సాంకేతిక రంగం లో మన అభివృద్ధి సామర్థ్య రంగాలలో సమాచారాన్ని విజ్ఞానాన్ని మనం పిల్లలకి తెలియజేయడానికి ఈ కార్య క్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు శ్రీహరి,మాలికా బేగం, ఎం సతీష్ కుమార్. ఉపాధ్యాయులు నాగేశ్వరమ్మ, భారతి,రమణయ్య నాగరాజ్ మోనికా తదితరులుపాల్గొన్నారు.

బోగోలులో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండల తాసిల్దార్ కార్యాల యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని తాసిల్దార్ మలిశెట్టి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఓటర్లను సన్మానించడంతోపాటు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓటుహక్కు ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతిజ్ఞచేశారు. 18 సంవత్సరాలు నిండిన పౌరులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవా లన్నారు. పై కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు మాలేపాటి నాగేశ్వరరావు, లేళ్లపల్లి సుధీర్ బాబు, పలువురు నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రంగవల్లుల అలంకరణలో మహిళ పోలీసులు

విశాలాంధ్ర- కావలి:నిత్యం ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ కోసం పరితపించే మహిళ పోలీసులు శనివారం లాఠీ పట్టిన చేతితోనే ముచ్చటగా ముగ్గులు వేసి .. రంగులు అద్ది రంగవల్లుల అలంకరణలో తమదైన ప్రతిభను కనబరిచారు. ఆదివారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్వాంగ సుందరంగా రంగులతో ముగ్గులు వేసి అందరిని అబ్బురపరిచారు. రక్షక బటుల నిలయాన్ని ఆనంద నిలయంగా మార్చడంలో ఈ మహిళ పోలీసులు రంగవల్లులతో మైమరిపించారు. కావలి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళా కానిస్టేబుల్లు వేసిన రంగవల్లులు అందాలు వీక్షకులను కనువిందు చేస్తున్నాయి. ఈ రంగవల్లుల కార్యక్రమంలో ఏఎస్ఐ శైలజ, మహిళ కానిస్టేబుల్లు అనూష, నందిని, మానస, షర్మిల, మర్తండా, సంధ్య పాల్గొన్నారు.

కావలి రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న వ్యక్తి గొట్టిపాటి

- మంచి మనోభావాలు కలిగిన గొట్టిపాటి శిష్యులు టిడిపితోనే ఉన్నారు
- మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కావలి: కావలి రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న వ్యక్తి దివంగత మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి కొండప నాయుడు 23వ సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎదుట గల గొట్టిపాటి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి గొట్టిపాటి అని, కార్యకర్తల మనోభావాల కోసం, కార్యకర్తల రక్షణ కోసం ఎంత దూరమైనా వచ్చే వ్యక్తి గొట్టిపాటి అని తెలిపారు. సోమశిల ఉత్తర కాలువ కోసం తీవ్రంగా కృషి చేసి, నీటిని సాధించిన వ్యక్తి గొట్టిపాటి అని తెలిపారు. రైతులు పంటలు పండించుకొని ఆనందంగా ఉండటానికి కారణం ఆయనే అని అన్నారు. అందుకే సోమశిల ఉత్తర కాలువకు గొట్టిపాటి కొండప నాయుడు ఉత్తర కాలువగా టీడీపీ ప్రభుత్వం నామకరణం చేయడం జరిగిందన్నారు. మంచి మనోభావాలు కలిగిన గొట్టిపాటి శిష్యులు తెలుగుదేశం తోనే కొనసాగుతున్నారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, పోతుగంటి అలేఖ్య, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం నాయకులు శ్రీరాములు, పెద్ద ఎత్తున టీడీపీ బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు..

జనవాణి సమస్యల పరిష్కారానికి
ప్రభుత్వ అధికారుల సహకారం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యాలయం గోమతి నగర్ నందు శనివారం జనవాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు కిషోర్ గునుకుల మాట్లాడుతూఏపి టిడ్కో చైర్మన్ జిల్లా పరివేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో నిరంతరా యంగాప్రతి బుధ,శనివారం జరుగుతున్న జనవాణి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారవేదిక అవుతుంది. ఈ సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ అమోఘం.న్యాయంగా చేయాల్సిన పనుల గురించి అధికారులకు తెలిపిన ప్పుడు సత్వరమే స్పందించి బాధితులకు న్యాయం చేయడంలో పూర్తిగాసహకరిస్తున్నారు. సామాన్యుడికి అందుబాటులో ఉంటూ జనవాణి కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజల మద్దతు తో తిరుగులేని నాయకుడిగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ తరపున నిలబడ్డారు.సమస్య ఎటువంటిదైనా న్యాయం ఉంటే వారికి మద్దతుగా జనసేన పార్టీ నిలబడుతుందని మా నాయకుడు పవన్ కళ్యాణ్నిరూపించారనితెలిపారు. ఈకార్యక్రమంలోజనసేనపార్టీ ,కార్యాలయ ఇన్ చార్జ్ జమీర్, కార్పొరేషన్ నాయకులు కరీం,పవన్ యాదవ్ పాల్గొన్నారు.

పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఇచ్చిన
నివేదిక రద్దు చేయాలి: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: గత ప్రభుత్వ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కందుకూరు తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు ఇచ్చిన నివేదిక ప్రజల ఆకాంక్ష మేరకు రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ దివి శివరాం అన్నారు శనివారం పట్టణంలోని దివి శివరాం నివాసంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధుల సమావేశం జరిగింది సమావేశంలో పలు అంశాలపై ముఖ్యంగా తాసిల్దార్ కార్యాల యంలో పెట్రోల్ బంకు ఏర్పాటు అడ్డుకునేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ ఇప్పటికే సబ్ కలెక్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని రాష్ట్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అయినా నిబంధనలకు వ్యతిరేకంగా పెట్రోల్ బంకు ఏర్పాటు కోసం సర్వే చేయడం దారుణమని ఎట్టి పరిస్థితుల్లో ప్రజల కోసం ఆ ప్రయత్నాలను అడ్డుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు పాలేటి కోటేశ్వరరావు పొడపాటి శ్రీనివాసరావు తోకల వెంకటేశ్వర్లు రాజేంద్ర బాబు చింతర బోయిన నరేష్ సుభాన్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోండి
- మెడికవర్ హాస్పిటల్

విశాలాంధ్ర- నెల్లూరు : నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ లో తక్కువ ఫీజులతోనే ఖరీదైన పరీక్షలు, వైద్య సేవలు అందించేందుకు నూతనంగా ప్రవేశపెట్టిన మెడికవర్ ఫ్యామిలీ కార్డు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి తెలియజేశారు. కేవలం 500 రూపాయలకే ఫ్యామిలీ కార్డు పొందవచ్చునని, దాని ద్వారా కుటుంబం మొత్తం రాయితీతో కూడిన వైద్య పరీక్షలు, వైద్య సేవలు, మందులు పొందవచ్చునన్నారు. గురువారం డాక్టర్ ధీరజ్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ ఫ్యామిలీ కార్డు ద్వారా కుటుంబ సభ్యులంతా ఓపి కన్సల్టేషన్ పై 25 శాతం, ఓపి పరీక్షలపై 15 శాతం రాయితీ పొందే అవకాశం ఉందన్నారు. అలాగే అడ్మిషన్ పై 10 శాతం, వైద్యేతర సేవలపై 50 శాతం, 10 కిలోమీటర్ల లోపు ఉచిత అంబులెన్స్ సదుపాయం, హెూమ్ హెల్త్ కేర్ సేవలపై 30 శాతం రాయితీ లభిస్తుందన్నారు. మందులపై 20 శాతం, హెల్త్ చెకప్స్ పై 10 శాతం, సూపర్ స్పెషాలిటీ వైద్యులతో మరో రెండు సార్లు ఉచితంగా ఓపి కన్సల్టేషన్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ ఫ్యామిలీ కార్డును దేశంలోని అన్నీ మెడికవర్ హాస్పిటల్స్ లలో వినియోగించుకోవచ్చునని స్పష్టం చేశారు. తగ్గిన అవుట్ పేషెంట్ (ఓపి) ఫీజులు మెడికవర్ హాస్పిటల్ లో ఫ్యామిలీ కార్డు సేవలతో సంబంధం లేకుండా అందరికీ వర్తించే విధంగా అవుట్ పేషెంట్ (ఓపి) ఫీజులను తగ్గించినట్లు డాక్టర్ ధీరజ్ రెడ్డి తెలియజేశారు. వెయ్యి(1000) రూపాయలు విలువైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవల ఓపి ఫీజును కేవలం 500 రూపాయలకే అందిస్తున్నామన్నారు. అలాగే 750 రూపాయలుగా ఉన్న స్పెషాలిటీ వైద్య సేవల ఓపి ఫీజును 350 రూపాయలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. అతి తక్కువ ఓపి ఫీజుల ద్వారా సామాన్యులకు సైతం కార్పొరేట్ వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు డాక్టర్ ధీరజ్ రెడ్డి స్పష్టం చేశారు. తగ్గించిన ఓపి ఫీజులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మెడికవర్ హాస్పిటల్‌లో పేపర్ లెస్ విధానాన్ని ప్రవేశ పెట్టామని, పేపర్ లెస్ విధానంలో భాగంగా ఇకపై ఓపి, వైద్య పరీక్షలు రిపోర్టులు, అడ్మిషన్ వివరాలు అన్నీ ఆన్ లైన్ విధానంలో కొనసాగుతాయన్నారు. మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టి ట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బింధు రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో అన్నీ రకాల క్యాన్సర్లకు అధునాతన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారని ఈ సేవలను ప్రజలు వినియోగిం చుకో వాలని సూచించారు. క్యాన్సర్ నివారణే లక్ష్యంగా పనిచేస్తున్న మెడిక వర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో గర్భాశయ ముఖ ద్వారపు క్యాన్స ర్ (సర్వికల్ క్యాన్సర్) స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తున్నామని, ఈ అవకాశాన్ని కూడా మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన పెంచుకోవాలి

అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: లోక అదాలత్‌పై అవగాహన పెంచుకొని కక్షలు కార్పణ్యాలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్ లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు లోక్‌అదాలత్‌లో కక్షి దారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్‌లో నిరుపేదలకు, లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షి దారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపారు.

ఎన్నికల హామీలను అట్టకెక్కించిన కూటమి ప్రభుత్వం: కాంగ్రెస్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచిన సూపర్ సిక్స్ అమలు చేయకపోవడానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జ్ నారపు రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తాళి బచావో కార్యక్రమాన్ని కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి పిలుపుమేరకు తాళిబచావో కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు, కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ అమలుచేస్తామని మాయ మాటలతో మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచించి, ఓట్లు దండుకు న్నారని కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రూరల్ ఇంచార్జ్ ఫయాజ్, ఏటూరి శ్రీనివాసన్ రెడ్డి మోహన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్, ఓ బి సి జిల్లా చైర్మన్ నరేష్, హుస్సేన్ భాష గణేష్ మల్లికార్జున్ రెడ్డి బద్రి కిషోర్ ఐఎన్టియుసి నాయకులు రాజా సేవాదళ్ సుజాత, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ విషయంలో హై కోర్ట్ తీర్పు

అధర్మంపై ధర్మం చెంపపెట్టు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : నెల్లూరు రాంజీ నగర్ కార్యాలయం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని వైసీపీ మహిళా నేత మల్లి నిర్మల కలిసి అభినందనలు తెలియజేశారు. నెల్లూరు రెడ్ క్రాస్ విషయంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించడం అధర్మంపై ధర్మం గెలవడమేనని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ కు రాజకీయాలు ఆపాదించి. నిజాయితీగా, నిస్వార్థంగా సేవ చేస్తున్న చంద్రశేఖర్ రెడ్డిని రెడ్ క్రాస్ నుంచి దూరం చేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. రెడ్ క్రాస్ ను రాజకీయాల్లోకి లాగిన వారి.నీచ సంస్కృతి నెల్లూరు జిల్లా ప్రజలందరికీ తెలిసిందన్నారు. భవిష్యత్తులో వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆమె పేర్కొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-ఉదయగిరి: స్థానిక శ్రీ మేకపాటి గౌతం రెడ్డి ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డా. జి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాధాన్యతను, విలువను వివరిస్తూ ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి, బోధనా బోధనేతర సిబ్బంది ఓటు విలువ గుర్తెరిగి ప్రతి ఒక్క ఎన్నికలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా తమ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యం పట్ల తమ యొక్క విశ్వాసాన్ని చాటి చెప్పాల్సిందిగా కోరారు. అంతే కాకుండా ఓటు హక్కును నిర్భయంగా మతం, ధనం, జాతి,కులం, భాష తదితర ఒత్తిడులకు లోనుకాకుండా వినియోగించుకోవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థి కార్యక లాపాల అధికారి కళాశాల విస్తరణ విభాగం ఆచార్యులు డా. టి గోపికృష్ణ పాల్గొని విద్యార్థులు, బోధనా బోధనేతర సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేపించారు ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు డా.జి. రఘునాధ రెడ్డి, డా. యన్. సునీత, డా.ఏ.వి.ఎస్.దుర్గాప్రసాద్, డా.ఎం.కిషన్ తేజ్, డా.జి.రమేష్, ఎమ్. కమలప్రియ విద్యార్థిని విద్యార్థులు, మరియు ఇతర బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

వార్డు సచివాలయ కార్యదర్శులు సమన్వయంతో విధులు నిర్వహించండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విధుల నిర్వహణలో వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ సూచించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 36వ డివిజన్ కెవిఆర్ పెట్రోల్ బంక్, పోలీస్ పెట్రోల్ స్టేషన్ సమీపంలోని ప్రాంతాలలో కమిషనర్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా డివిజన్ పరిధిలో నిర్వహించేలా పర్యవేక్షించాలని సూచించారు. భవన నిర్మాణ సామాగ్రి రోడ్లను ఆక్రమిస్తూ డంప్ చేసి ఉన్న వారిని గుర్తించి యజమానులకు నోటీసు జారీ చేసి జరిమానా విధించాలని ఆదేశించారు. పూడికతీత పనులకు అడ్డంకిగా ఉన్న కాలువలపై నిర్మించిన ఆక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీధులలో గార్బేజ్ పాయింట్లు, ఫ్లోర్ పాయింట్లు ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని సూచించారు. అనధికార నిర్మాణాలు, అక్రమ కట్టడాలను గుర్తించి తొలి దశలోనే వాటిని తొలగించేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. డివైడర్లపై ఉన్న మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందేలా చూసి, వాటి ఎదుగుదలకు అవసరమైన అన్ని రక్షణ చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్ ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, అన్నివిభాగాల అధికారులు, వార్డుసచివాలయకార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభ పురస్కారం అందుకున్న వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ముత్తుకూరు: తెలుగు సాహితీ లోకంలో వివిధ ప్రక్రియల్లో ప్రతిభను కనపరచిన వారికి శ్రీ శ్రీ కళా వేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పొయెట్రీ అకాడమీ,టి ఏ ఎన్ ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేదికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. ఉమ్మడితెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యం లో ప్రతిభ కనబరిచిన కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్ట మైన ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం, బలిజ పాళెం గ్రామం కు చెందిన కవి, రచయిత, సినీ గేయ రచయిత బైనా వెంకటేశ్వర్లు సాహితీ ప్రతిభ కు తెలుగు కీర్తి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళా వేదిక సీఈఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం తెలు గు రాష్ట్రాల సాహితీవేత్తలు, కవులు పాల్గొని అభినందనలు తెలిపారు.

అనారోగ్యంతో పూనూరు రవికుమార్ రెడ్డి మృతి

విశాలాంధ్ర- కావలి రూరల్ : కావలి మండలం గౌరవరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పూనూరు రవికుమార్ రెడ్డి అలియాస్ ఉప్పు రవి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. గౌరవరం జాతీయ రహదారి ప్రక్కన ఆర్‌ఆర్ దాబా నిర్వహిస్తూ ఎంతోమంది లారీ డ్రైవర్లకు ఆపదలో ఉన్నప్పుడు తన వంతు సాయం అందించేవాడు. అంతేకాకుండా గ్రామంలో బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా నిలబడేవారు. ప్రతి ఒక్కరితో కలవిడిగా ఉంటూ అందరికీ ఆత్మీయుడుగా పేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ బోలోపేతానికి అన్ని విధాల కృషి చేసి ప్రజా అభిమానం చూరకొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శనివారం తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త తెలిసి గౌరవరం గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి. జిల్లాలోని ఉన్న ఆయన అభిమానులు బాధాతప్త హృదయంతో అలమటిస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రజలు ఆయన మరణం వార్తను జీర్ణించుకోలేకపోతున్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం సందర్భంలోని స్త్రీశక్తి భవనం సమావేశం మందిరంలో శనివారం "విధాన్ సేసమాధాన్" కార్యక్రమంలో భాగంగా మండలంలోని మహిళలకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి, న్యాయమూర్తి కె.వాణి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలనేఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలపై అవగాహన కలిగిస్తున్నామన్నారు. ఫై కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జిఎం.శోభ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిఇ.సుధాకర్,అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమసింహ, స్పెషల్ మేజిస్ట్రేట్ పరశురాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం, లోక్ అథాలత్ సభ్యుడు మాలకొండరెడ్డి, సీనియర్ న్యాయవాది కెనడి, బిట్రగుంట సబ్ ఇన్స్పెక్టర్ భోజ్యానాయక్ పలువురు న్యాయవాదులు సచివాలయమహిళాసిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

జన సైనికులు నిస్వార్ధంగా పనిచేస్తున్నారు

విశాలాంధ్ర-ముత్తుకూరు: రాష్ట్రంలో జనసైనికులు తమ అధినేత పవన్ కళ్యాణ్. రాష్ట్రానికి చేస్తున్న సేవ, ఆయన ఆదేశాల మేరకు జనసైనికులు సైతం నిస్వార్ధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు .అన్న విషయాన్ని రోజా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం సర్వేపల్లి నియోజకవర్గం జనసేన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రోజ నోరు అదుపులో పెట్టుకో జనసై నికులని జెండా కూలీలనీ మాట్లాడడం నీకు సబబు కాదన్నా రు.మా అధినేత జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో జనసైనికులు నిస్వార్ధంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో నీతి నిజాయితీగా పని చేస్తున్నానన్నారు.

యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: నేటి యువత, ఓటు హక్కు లేనివారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించాలని తహసీల్దార్ అబ్దుల్ అమీద్ పేర్కొన్నారు. శనివారం జనవరి 25వ తేదీన 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వలేటివారిపాలెం తహసీల్దార్ కార్యాలయం నుండి వలేటివారిపాలెం బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ అబ్దుల్ అమీద్ మాట్లాడుతూ..ఈ సంవత్సరం థీమ్ "ఓటింగ్ సమానమైనది ఏమీ లేదు, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను" అనేది ఎన్నికల ప్రక్రియలో పాల్గొనడం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జనవరి 25, 1950న స్థాపించబడిన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఏటా జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతున్నదని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఓటు యొక్క ప్రాముఖ్యతను పౌరులకు అర్థమయ్యే విధంగా చెప్పడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఢీ టీ నాయబ్ రసూల్, ఆర్ ఐ ప్రసాదు, మండలసర్వేయర్ గోపి రెడ్డి, ఆర్ లు, బాదుళ్ల, మల్లేశ్వరి, అంజలి, నారాయణ, మనోజ్ రెడ్డి,పాఠశాల హెచ్ ఎం కమల్ కుమార్ వివిధ విభాగాల ఉద్యోగులు, పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు :జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీసు అధికారులు సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి, ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించిన జిల్లా ఎస్పీ. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధం ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురూకత, భద్రత కల్పిస్తూ సమాచారాన్ని అందించడం.ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. మీతోపాటు కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు, స్థానికులకు చైతన్యం కల్పించాలి.జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లలోనూ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ యస్.పి.(అడ్మిన్) .సౌజన్య అడిషనల్ యస్.పి.(ఏఆర్) మునిరాజ డీఎస్పీ శ్రీనివాసరావు , డిఎస్పి (ఏఆర్) చంద్రమోహన్, ఏఓ చంద్రమౌళి, లీగల్ అడ్వైజర్ ,ఎస్బి సీఐ లు, ఆర్ ఐ లు, ఇతర డీపీఓపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకుమార్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: అద్దంకి పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఆంగ్ల అధ్యాపకులు గా పని చేస్తున్న రాజకుమార్‌కి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పిహెచ్‌డిని ప్రధానం చేసింది. రవీంద్రనాథ్ ఠాగూర్ రచనల మీద " హ్యూమానిజం అండ్ సివిలైజేషన్ ఇన్ ది సెలెక్ట్ ప్రొజ్ వర్క్స్ అఫ్ రబీంద్రనాథ్ ఠాగూర్ : ఎ కాంటెంపొరరీ పర్స్పెక్టివ్" అన్ని అంశం ప్రధాన ఇంటివృత్తంగా తన పరిశోధన సాగించిన రాజకుమార్ తెలియ చేశారు. అంతరించిపోతున్న మానవతా విలువల్ని, విశ్వ మానవ కుటుంబం యొక్క ఆవశ్యకతను రవీంద్రుడి రచనల ఆధారంగా నేటి ప్రపంచానికి తన పరిశోధన చాటి చెపుతోందని డాక్టర్ రాజకుమార్ తెలియచేసారు. యూనివర్సిటీ లోని ఆంగ్ల శాఖలో పని చేస్తున్న ఆంగ్ల ప్రొఫెసర్ ప్రభాకర్ ఈ పరిశోధనా వ్యాసానికి పర్యవేక్షకులు గా వ్యవహరించారు.

జీ తెలుగు సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం

సోమవారం నుండి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జీ తెలుగు ఛానల్ ఆరంభం నుంచి ఆసక్తికరమైన అంశాలతో ఆకట్టుకునే కాన్సెప్ట్‌తో ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలను అందిస్తూ తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచుతోంది. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు మరో కొత్త సీరియల్తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆసక్తికరమైన కథ, కథనంతో రూపొందుతున్న సరికొత్త సీరియల్ ఎన్నాళ్లో వేచిన హృదయం జనవరి 27న ప్రారంభం కానుంది. బాధ్యతలు, బంధాలే ప్రధానంగా సాగే అందమైన ప్రేమకథ ఎన్నాళ్లో వేచిన హృదయం సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2:30 గంటలకు, మీ జీ తెలుగులో! ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ త్రిపుర (తన్వియ) అనే ఒక స్కూల్ టీచర్, వ్యాపారవేత్త అయిన బాలకృష్ణ(చందు గౌడ) మధ్య సాగే కథతో రూపొందుతోంది. కారు ప్రమాదంతో మానసిక వైకల్యానికి గురైన బాలకృష్ణ ఆరోగ్యం బాగుపడేందుకు అతణ్ని రామాపురం తీసుకొస్తారు. కుటుంబ బాధ్యతలతో సాగుతున్న త్రిపుర జీవితం బాలతో ఎలా ముడిపడుతుంది? బాల ఆరోగ్యం బాగుపడేందుకు త్రిపుర ఏం చేసింది? ఇద్దరి జీవితాల్లో వచ్చే సమస్యలేంటి? అనే విషయాలు తెలుసుకోవాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ని మిస్ కాకుండా చూసేయండి!ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు రెట్టింపు వినోదం అందించేందుకు సిద్ధమైంది. చందు గౌడ, తన్వియ ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, ముంతాజ్, లక్ష్మణ్, ఉమ, కౌశల్, ప్రసాద్, కరాటే కల్యాణి, విశ్వ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అద్భుతమైన కథాంశం, ఆసక్తికరమైన మలుపులతో సాగే ఎన్నాళ్లో వేచిన హృదయం సీరియల్ మీరూ తప్పక చూడండి

లక్ష్మీ నరసింహ స్వామివారికి సహస్ర దీపాలంకార సేవ

విశాలాంధ్ర-రాపూరు: పెంచల కోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4 శ్రీ స్వామి వారికి అభిషేకం,గం.10.30కి శ్రీ వార్లకు కళ్యాణోత్సవం మరి యు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసింహ స్వామి వారికి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్చరణలతో మంగళవాయి ద్య, గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు. ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఏర్పాట్లను పరిశీలించారు.

దేశ భవిష్యత్ ను నిర్దేశించే

యువత ఓటును నమోదు చేసుకోవాలి

ఉపకులపతి విక్రమ సింహపురి యూనివర్సిటీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: 18 ఏళ్ళు నిండిన ప్రతి యువత ఓటు హక్కును కలిగిఉండటం, వినియోగించుకోవడం రెండూ అతిముఖ్యమని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉప కులపతి ఎస్ విజయభాస్కర్ రావు తెలిపారు.శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవంను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలసి విక్రమ సింహపురి విసి, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, ఆర్డిఓలు మానవహారంగా ఏర్పడ్డారు.అనంతరం జరిగిన జాతీయ ఓటరు దినోత్సవ సమావేశంను జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ సందర్భంగా విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ విసి విజయభాస్కర్ రావు మాట్లాడుతూ రాబోయే కాలంలో దేశ భవిష్యత్ ను నిర్దేశించే యువత తమ ఓటు ను తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ పరిధిలోని 98 కళాశాలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని, తద్వారా నూతన ఓటు రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేపట్టామన్నారు.జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడి మౌలిక హక్కుఅని అన్నారు. గత ఎన్నికల సందర్భంగా చాలామందికి ఓటు హక్కును కల్పించామని, ఇంకా జిల్లాలో 18 ఏళ్ళు నిండిన దాదాపు 60 వేల మంది ఓటరుగా నమోదు చేయించుకోవాల్సిన వారున్నారని అన్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, ఇతర సాంస్కృతిక క్లబ్బులు ద్వారా కాలేజీల్లో ప్రజాస్వామ్యంలో ఓటుకున్న ప్రాధాన్యతను తెలియజేయాలన్నారు. కాగా జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు తమ అభినందనలన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనదని, భారతదేశంలో ప్రజాస్వామ్యం మరింతగా పరిఢవిల్లటానికి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా భారత ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అందించిన సందేశాన్ని వర్చువల్‌గా ఆహుతులకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను వైస్ ఛాన్సలర్, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా అందజేశారు. అలాగే ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న సీనియర్ ఓటర్లు కొప్పుల నరసయ్య, వెంక టేశ్వర్లు,సుబ్బారావు, కృష్ణమ్మ, సుగుణమ్మ, కాంతారావు తదిత రులను ఘనంగా సన్మానించారు. చివరగా జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ , వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఉదయ భాస్కరరావు, ఆర్డిఓ అనూష, డిఆర్ డిఏ పిడి నాగరాజ కుమారి,ఆర్ ఐ ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కడపకు ఎక్స్‌ప్రెస్ బస్సు పునఃప్రారంభం

విశాలాంధ్ర- కావలి: సోమవారం నుండి కడపకు ఎక్స్‌ప్రెస్ బస్సు పునఃప్రారంభిస్తున్నట్లు ఎపియస్ ఆర్టీసీ కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల రద్దుచేసిన ఈ ఎక్స్‌ప్రెస్ బస్సును ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మరియు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి గార్ల ఆదేశాలు మరియు ఉద్యోగులు, వ్యాపారుల విజ్ఞప్తి మేరకు పునఃప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సు కావలిలో ఉదయం 6.45 గంటలకు బయలుదేరి కడపకు 11.50 గంటలకు చేరుతుందని, తిరిగి కడపలో మధ్యాహ్నం 12.30 గంటలకు బయలుదేరి కావలికి సాయంత్రం 6.30 గంటలకు చేరుతుందని ఆయన వివరించారు. గతంలో సరైన ఆదాయం లేనందున రద్దు చేయబడిన ఈ సర్వీసును ఉద్యోగులు, వ్యాపారులు ఇతర ప్రయాణికులు వినియోగించుకుని ఆదరించాలని ఆయన కోరారు.

అక్రమ లే అవుట్‌లపై ఎంపీడీవో పంజా

కొనసాగుతున్న అక్రమ లేఔట్ ల తొలగింపు చర్యలు

విశాలాంధ్ర- కావలి రూరల్: ఆమె పేరంటేనే అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఏ క్షణాన ఏ అక్రమ లేఔట్ ల పై దాడులు చేస్తారని అక్రమ లేఔట్ దారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న అక్రమ లేఔట్లపై ఆమె జూలు విదిల్చి "శివ" తాండవం చేస్తోంది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లితే ఎంతటి వారైనా, ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించడం లేదు. నిజాయితీతో విధి నిర్వహణ సాగిస్తూ అక్రమ లేఔట్ దారుల భరతం పడుతుంది.. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా తనదైన శైలిలో రాజీలేని విధి నిర్వహణ సాగిస్తుంది. ప్రస్తుతం కావలిలో ఎక్కడ చూసినా, ఏ టీ స్టాల్ దగ్గర మాట్లాడుకున్న ఆమె పేరే హాట్ టాపిక్ గా మారింది. అమె కావలి మండల అభివృద్ధి అధికారి సి హెచ్ శ్రీదేవి. అక్రమార్కుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది .ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ లేఔట్లు వేసిన వారిపై "లేడీ" సింగ మలైలా విరుసుకు పడుతుంది. శుక్రవారము , శనివారములలో వరుసగా కావలి మండల పరిధిలోని అమదాల దిన్నె, తుమ్మలపెంట పంచాయతీలోని ఉన్న అక్రమ లేఔట్లను గుర్తించి తొలగింపు చర్యలు చేపట్టారు. తుమ్మలపెంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపన తూర్పు వైపున ఉన్న 1406,1407,1409 సర్వే నెంబర్లలో సుమారు 7 ఎకరాల విస్తరణ స్థలంలో అక్రమార్కులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా అక్రమంగా లేఔట్ వేయడంతో ఆ అక్రమ లేఔట్ ను జెసిబి సహాయంతో ఎంపీడీవో సి హెచ్ శ్రీదేవి దగ్గరుండి సరిహద్దు రాళ్లను తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ అక్రమ లేఔట్ లో 50 సెంట్లు కు మాత్రమే వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూమిగా కన్వర్షేషన్ చేసుకోవడం జరిగింది. మిగతా స్థలానికి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవటం విశేషం.అదేవిధంగా లేఔట్ చుట్టూ ఉన్న ఫినిషింగ్‌ను జెసిబి సాయంతో తొలగించారు. తుమ్మలపెంట దగ్గర వేసిన లేఅవుట్ వైసిపి పార్టీకి చెందిన ఓ లీడర్ ది. అయినా ఆ ప్రాంతంలో మత్స్యకారులు ఘర్షణలకు దిగే అవకాశం ఉన్న ఎవరికి భయపడ కుండా "లేడి" సింగమలై లా అక్రమ లేవుట్ పై విరుచుకు పడింది. దరువును ఆక్రమించిన లే అవుట్ నుంచి దరువును కాపాడింది. అదేవిధంగా రోడ్లను కాలువలను గుర్తించి లేఔట్లు తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆ అక్రమ లేఔట్‌లో దేవదాయ భూములు ఉన్నట్లుగా అనుమానాలను ఉన్నాయని, వాటిని కూడా త్వరలో గుర్తించి దేవదాయ స్థలాన్ని అక్రమ లేఔట్ నుంచి కాపాడుతామని ఆమె తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై తిరుమల్ రెడ్డి, ఇంచార్జ్ మండల విస్తరణ అధికారి షేక్ అబ్దుల్ సమద్, వీఆర్వో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.